بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 17.05.2019 (Telugu)**

## దైవ ఏకత్వము లేని, అన్యారాధనతో నిండివున్న ఈ ప్రపంచ భూభాగములో కేంద్ర నిర్మాణమునకు అల్లాహ్ తఆలా అనుగ్రహించెను, ఇక్కడి నుండి దైవ ఏకత్వమును వ్యాపింపజేయుటకు ఒక నూతనోత్తేజముతో పని చేయండి, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని లక్ష్యమును నెరవేర్చండి, తద్వారా నగరములు, పట్టణములు మూకుమ్మడిగా అల్లాహ్ తఆలా ఏకత్వమును ప్రకటించును గాక!

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17.05.2019 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ చ టిల్ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

ఇస్లామాబాద్ (లండన్)లో క్రొత్తగా నిర్మించిన 'మస్జిద్ ముబారక్' ప్రారంభోవత్సము సందర్భమున సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మస్జిద్‌లో కృతజ్ఞతా సాష్టాంగము చేసిన తర్వాత ఖుత్బా జుమా ప్రసంగించిరి.

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తులను పఠించిరి.

قُلۡ اَمَرَ رَبِّیۡ بِالۡقِسۡطِ ۟ وَاَقِیۡمُوۡا وُجُوۡہَکُمۡ عِنۡدَ کُلِّ مَسۡجِدٍ وَّادۡعُوۡہُ مُخۡلِصِیۡنَ لَہُ الدِّیۡنَ ۬ؕ کَمَا بَدَاَکُمۡ تَعُوۡدُوۡنَ ○
فَرِیۡقًا ہَدٰی وَفَرِیۡقًا حَقَّ عَلَیۡہِمُ الضَّلٰلَۃُ ؕ اِنَّہُمُ اتَّخَذُوا الشَّیٰطِیۡنَ اَوۡلِیَآءَ مِنۡ دُوۡنِ اللّٰہِ وَیَحۡسَبُوۡنَ اَنَّہُمۡ مُّہۡتَدُوۡنَ ○
یٰبَنِیۡۤ اٰدَمَ خُذُوۡا زِیۡنَتَکُمۡ عِنۡدَ کُلِّ مَسۡجِدٍ وَّکُلُوۡا وَاشۡرَبُوۡا وَلَا تُسۡرِفُوۡا ۚ اِنَّہٗ لَا یُحِبُّ الۡمُسۡرِفِیۡنَ ○

(అల్ఆరాఫ్: 30-32) అనగా నీవనుము. న్యాయమును పాటించుమని, మీరు ప్రతి మస్జిద్‌లో తన శ్రద్ధ (అల్లాహ్ వైపు) వహించుమని, ధర్మమును అతని కొరకే ప్రత్యేకించుచు అతనినే పిలువుమని, నా ప్రభువు ఆదేశించెను. మిమ్ములను మొదటి సారి పుట్టించినట్లు, మీరు మరణించిన తరువాత తిరిగి చేరుకొందురు. ఒక పక్షమునకు అతడు మార్గదర్శనము ప్రసాదించెను. మరొక పక్షమునకు దుర్మార్గము తప్పనిసరి అయ్యెను. నిశ్చయముగా అల్లాహ్‌ను విడిచి షైతానులను మిత్రులుగా చేసికొనిన వారు వీరు. వారు మార్గదర్శనము పొందినవారని అనుమానింతురు. ఓ ఆదమ్ సంతతి ప్రజలారా! ప్రతి మస్జిద్‌లో తన అలంకరణ (ధర్మమును పాటించు దుస్తులు) వెంటనిడుకొనుము. తినుము, త్రాగుము, కాని హద్దులు మీరకుము. నిశ్చయముగా అతడు హద్దులు మీరు వారిని ఇష్టపడడు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేడు ఇస్లామాబాద్‌లో మనకు ఈ మస్జిద్‌లో జుమా నమాజ్ చదువుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహము కల్పించుచున్నాడు. నేడు మనము ఈ మస్జిద్‌ను సాంప్రదాయము ప్రకారము ప్రారంభించుచున్నాము. కాని ఆచరణ రూపంలో నేను ఇక్కడికి వచ్చినప్పటి నుండే నమాజులు, ఇతర కార్యక్రమాల పరంపర మొదలైనది. అల్లాహ్ తఆలా కృపానుసారము గత పది పదిహేను సంవత్సరాలలో మస్జిదుల నిర్మాణము వైపు జమాఅత్‌నకు ప్రత్యేక దృష్టి కలిగినది. నేను ఈ మస్జిద్ పేరు మస్జిద్ ముబారక్ అని పెట్టినాను. ఇక్కడ వర్తమాన ఖలీఫా నివాసమున్నందున దీనికి ప్రాముఖ్యత గలదు. కొందరు సేవకుల నివాసములు కూడ ఇక్కడ గలవు. దాదాపు ప్రతి రోజు నాకు అవసరముండే కార్యాలయములు కూడ ఇక్కడున్నవి. ఈ విధంగా ఈ స్థలము,

ఈ మస్జిద్ కేంద్ర మస్జిద్ అయినందున ప్రాధాన్యత సంతరించుకున్నది. మస్జిద్ ముబారక్ తరహాలో ఈ మస్జిద్ అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించు గాక! అన్ని విధాలా శుభదాయకమగుగాక! దీనికి నామకరణం చేసేందుకు ఆలోచించుచుండగా అకస్మాత్తుగా నాకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక దైవవాణి గుర్తుకొచ్చినది. కావున ఈ పేరు పెట్టబడెను. ఆ దైవవాణి ఇట్లు గలదు. مُبَارَكٌ وَمُبَارَكٌ وَكُلُّ اَمْرٍ مُبَارَكٍ يُّجْعَلُ فِيْهِ దీని అనువాదము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదాలలో ఇట్లు గలదు. ఈ మస్జిద్ శుభము ప్రసాదించునది, శుభము గలది, ఇందులో ప్రతి శుభమైన పని చేయబడును. మస్జిద్ ముబారక్ ఖాదియాన్‌లో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రపంచములో ఇస్లాం వ్యాపించాలని, విజయము సాధించాలని వారి హృదయములో యున్న కోరికలు, ఆవేదన వలన వారు చేసిన దుఆలు ఈ మస్జిద్‌నకు కూడ అందుచుండుగాక! కేంద్రము ఇక్కడికి మారుట అన్ని విధాలా శుభదాయకము అగుగాక! అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా వెలువడే ప్రణాళికలన్ని అల్లాహ్ తఆలా శుభములు, అనుగ్రహములను అకర్షించుగాక! హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ గురించి అల్లాహ్ తఆలా దృష్టిలో గల శుభములన్ని ఈ మస్జిద్‌నకు కూడ అందుగాక! అల్లాహ్ తఆలా మనకు ప్రసాదించిన ఈ విశాలతను అల్లాహ్ తఆలా పెంచుచుపోవుగాక! ఏ శుభములు, కరుణలను మనతో శత్రువు తన దృష్టిలో లాక్కున్నవన్నిటిని అల్లాహ్ తఆలా మనకు గతము కంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఈ మస్జిద్, ఈ కేంద్రము నుండి ప్రగతి రూపంలో ప్రసాదించుగాక! అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి చెందుచున్నది. మనము అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించినంత వరకు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించినంత వరకు అల్లాహ్ తఆలా శుభములను పొందెదము, ఆయా ప్రగతిలో భాగస్వాములగుదుము. కనుక మనము ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఈ క్రొత్త నగరములో నివాసమునకు అల్లాహ్ తఆలా ఎవరెవరిని అనుగ్రహించెనో, ఈ క్రొత్త జనావాసమునకు సమీపములో నివాసము ఏర్పాటు చేసుకుంటున్న వారందరు అహ్మదియ్యత్, నిజమైన ఇస్లాం స్వచ్ఛమైన చిత్రమును ప్రజలు తిలకించే విధంగా తమ పరిస్థితులను మార్చుకోవలెను. ఇక్కడి జనావాసానికి ఒక నూతన దిశ కలిగినది. కావున ఇక్కడి స్థానికులు మరో కోణంలో మనలను చూచెదరు. కావున ఈ విధంగా తమను తాము గతము కంటే ఎక్కువ ఆదర్శవంతులుగా చూపవలెను. వారిపై తమ మంచి ప్రభావము వేయవలసి వుండును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేను పఠించిన సూక్తులలో అల్లాహ్ తఆలా విశ్వాసులకు ఇట్లు స్పష్టంగా తెలిపెను. మీరు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందదలచినచో తమను తాము అల్లాహ్ తఆలా కొరకు ప్రత్యేకించుకొనుము. మీరిలా చేయనిచో మీరు అభివృద్ధి చెందక దుర్మార్గ గుండములో పడిపోవుదురు. మస్జిదుల ఉద్ధేశమును పూర్తి చేసినప్పుడే మీరు అల్లాహ్ తఆలా బహుమానములను పొందగలరు.

ఇప్పుడు వ్యతిరేకులు హింస, దౌర్జన్యములో తమ హద్దులు దాటుచున్నారు. కావున ఈ పరిస్థితులలో మనము మన ఆరాధనల వైపు మరింత దృష్టి సారించాల్సిన, ఇస్లాం నిజమైన బోధనను ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరమున్నది. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. اُدْعُوْهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ (అల్ ఆరాఫ్:30) ధర్మమును అతని కొరకే ప్రత్యేకించుచు అతనినే పిలువుమని, అతని ఉపకారములను పదే పదే గుర్తు చేసుకోవాలని పవిత్ర ఖుర్ఆన్‌లో వ్రాసి వున్నది. ఆరాధనల సారాంశమేమనగా తాను అల్లాహ్ తఆలాను దర్శించునట్లు తమను తాము నిలబడవలెను లేదా అల్లాహ్ తఆలా తనను చూస్తున్నట్లు నిలబడవలెను. అన్ని రకాల కలుషితం, అన్ని

రకాల అన్యారాధన నుండి తనను తాను పవిత్రము చేసుకోవలెను. అతని వైభవము, అతని పోషణను సదా జ్ఞాపకము చేసుకోవలెను. ఆమోదిత దుఆలతో పాటు ఇతర దుఆలు అల్లాహ్ తఆలాతో అధికంగా యాచించవలెను. తరచుగా పశ్చత్తాపము, ఇస్తిగ్ఫార్ చేయవలెను. పదే పదే తన బలహీనతను గుర్తు చేసుకోవలెను. తద్వారా మనసు పవిత్రమగును. అల్లాహ్ తఆలాతో నిజమైన బంధము ఏర్పడును. అతని ప్రేమలోనే లీనము కావలెను. ఇట్లనిరి. మనము మన ఆత్మ పరిశీలన చేసుకోవలెను. చిన్న చిన్న విషయముల వలన మనలో కోపములు, కలహాలు యున్నచో వాటిని దూరము చేసుకోవలెను. ఉపవాసముల హక్కులు చెల్లించవలెను. అల్లాహ్ తఆలా కొరకే ధర్మమును ప్రత్యేకించుచు అతనిని ఆరాధించవలెను. అనంతరం అతని ఆదేశములను పాటించవలెను. ఇదే విధంగా మరో సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇస్లాం అనబడు దానిలో ఇప్పుడు తేడా ఏర్పడినది. దుష్ప్రవర్తనలు అధికమైనవి. مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ లో సూచించబడిన నిజమైప ధర్మము కనుమరుగైనది. అనగా అది నామమాత్రానికి కూడ కనిపించడం లేదే. అల్లాహ్ తఆలా పట్ల విశ్వసనీయత, వినమ్రత, ప్రేమ, నమ్మకము అదృశ్యమైనవి. ఆయా శక్తులను మరల జీవింపజేయాలని అల్లాహ్ తఆలా నిర్ణయించెను.

మరో సందర్భమున వారిట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ ప్రకారము మానవ సహజ స్థితులకు దాని ప్రవర్తన, ఆధ్యాత్మిక స్థితులతో గట్టి సంబంధములు గలవు. ఎంత వరకనగా మానవుని అన్న పానీయాల పద్ధతులు కూడ మానవుని ప్రవర్తన, ఆధ్యాత్మిక స్థితులపై ప్రభావము చూపును. వారిట్లనిరి. ఆయా సహజ స్థితులను శాసనము మేరకు వినియోగించినచో ఉప్పు కర్మాగారములో పడిన ప్రతి వస్తువు ఉప్పుగా మారినట్లే ఈ స్థితులన్ని సత్ప్రవర్తనలుగా మారును. ఇంకా వారిట్లనిరి. మానవుని ఆధ్యాత్మిక స్థితిని మెరగుపరచుకొనుటకు బాహ్య ఆహారము కూడ ప్రభావము చూపును. అందుకే సమతుల్యమైన ఆహారము భుజించవలెను. సమతుల్యమైన ఆహారముతో మానవుని ప్రవర్తనలు కూడ సమతుల్యముగా మారును. అల్లాహ్ తఆలా ఆరాధన వైపు కూడ శ్రద్ధ కలుగును. అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَّكُلُوْا وَاشْرَبُوْا وَلَا تُسْرِفُوْا అనగా తినము, త్రాగుము కాని తినుటలో అనవసర హెచ్చుతగ్గులు మంచిది కాదు. లేనిచో దీని వలన సమతుల్యత దెబ్బ తినును. తద్వారా దీని ప్రభావము ఆధ్యాత్మికతపై కూడ పడును. ఒక నిజమైన ఆరాధకుడు ధర్మమును అల్లాహ్ తఆలా కొరకు ప్రత్యేకించుచు ఆరాధించును. అతడు తన ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకోవడము, అల్లాహ్ తఆలాతో బంధమును పెంచుకొనుటయే కాక తన శారీరక స్థితిని కూడ మెరుగుపరచుకొనును. అల్లాహ్ తఆలా వరములను కూడ అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు వినియోగించును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇచట ఒక ముఖ్యమైన విషయము చెప్పదలచితిని. కొందరు తమ పొరుగువారితో, మిత్రులతో చాలా మంచిగా వ్యవహరిస్తారు. కాని ఇంట్లో తమ భార్యాపిల్లలతో మంచిగా వ్యవహరించరు. ఇది వారి వ్యక్తిగత విషయము కాదు. ఎందుకనగా ఈ విషయము జమాఅత్ ఐక్యతతో పాటు శాంతిని ప్రభావితం చేయును. కుటుంబ అశాంతి పిల్లలపై ప్రభావము చూపును. పిల్లలు భవిష్యత్తులో జమాఅత్‌నకు గొప్పగా ఉపయోగపడే బదులు జమాఅత్ నుండి, ధర్మము నుండి దూరమగుదురు. ఇస్లాంను వ్యాపింపజేయుటకు, తమ ధర్మమును అల్లాహ్ తఆలా కొరకు ప్రత్యేకించుట కొరకు తమ భావితరాలను కూడ చక్కదిద్దవలసిన అవసరమున్నది. ఈ దుస్థితులు ఎదురగుచున్న చోట సభ్యులు తమ కుటుంబములలో శాంతి, ఆనందమును స్థాపించుటకు కూడ ప్రయత్నించవలెను. ఇలాగే చిన్న చిన్న విషయముల వలన ఆగ్రహానికి లోనయ్యే స్త్రీలు కూడ తమ పిల్లల సంస్కరణ కొరకు తమ స్థితులను మెరుగుపరచుకోవలెను. మనము మన గృహములను ఈ నెల శుభములతో పూరించుకొనుటలో ఈ రమజాన్‌ను ప్రత్యేకించుకోగలరు. నిష్టాపరతలో మనము ముందగుడు వేయవలెను. దర్శన నిమిత్తం పుణ్యము చేయుట, గర్వము, అహం మొదలగు వాటి నుండి మనము దూరముండవలెను. ఎంత అధికంగా అల్లాహ్ తఆలా

శుభములు మనపై కలుగుచున్నవో అంతే అధికంగా ప్రతి విషయములో మనము అల్లాహ్ తఆలా ప్రీతిని పొందు మార్గములను అన్వేషించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా మనకందించిన ఈ కేంద్రపు అసలు ఉద్దేశము దీనిని ధార్మిక అవసరాలకు వినియోగించుటయే. కాని బాహ్య రూపంలో కూడ ఇది అల్లాహ్ తఆలా కృపయే. ఈ కేంద్రము ద్వారా అల్లాహ్ తఆలా మనకు ధార్మిక, ప్రాపంచికపరమైన రెండు వరములను ప్రసాదించెను. కావున ప్రతి కోణమును మనము గుర్తు చేసుకొంటూ అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపవలెను. అల్లాహ్ తఆలా ఉనికిని చూపించుటకు మన మాటలు, చేతలు ఇతరులను ప్రభావితం చేసే విధంగా వుండవలెను. ఏ విధంగా చూసినా మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో సాష్టాంగము చేస్తున్నాము. ఎందుకనగా అతడే కరుణించి మనము ఈ నగరమును నిర్మించుటకు అనుగ్రహించెను. ఇదొక చిన్న ప్రాంతమైనను కేంద్రమైనందుకు దీనికి చాలా ప్రాముఖ్యత గలదు. దైవ ఏకత్వము లేని, అన్యారాధనతో నిండివున్న ఈ ప్రపంచ భూభాగములో కేంద్ర నిర్మాణమునకు అల్లాహ్ తఆలా అనుగ్రహించెను, ఇక్కడి నుండి దైవ ఏకత్వమును వ్యాపింపజేయుటకు ఒక నూతనోత్తేజముతో పని చేయండి, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని లక్ష్యమును పూర్తి చేయండి, తద్వారా నగరములు, పట్టణములు మూకుమ్మడిగా అల్లాహ్ తఆలా ఏకత్వమును ప్రకటించును గాక! నేడు నోటికి వచ్చినట్లు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా మాట్లాడేవారు వారి పతాక నీడన చేరుటలో గర్వపడువారదురు గాక! వారిపై దురూద్ పంపువారదురు గాక! దుఆలతో, ఆచరణతో వర్తమాన ఖలీఫాకు ఎలా సహాయము చేయవలెనో ప్రతి అహ్మది ఆలోచించవలసిన అవసరమున్నది. రమజాన్ మాసములో ఈ మస్జిద్‌ను ప్రారంభించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కల్పించుచున్నాడు. గత ఖలీఫాల హయాం గురించి నాకు తెలియదు కాని నా హయాంలో మాత్రము రమజాన్ మాసములో మస్జిద్ ప్రారంభోత్సవము ఇది మొదటి సారి. ఈ శుభములు గల, దుఆలు ఆమోదించబడు నెలను సద్వినియోగం చేసుకొంటూ అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి, ప్రపంచములోని ఈ భూభాగంలో కేంద్ర నిర్మాణ లక్ష్యము పూర్తి అగుటకు దుఆ చేయగలరు, చాలా దుఆ చేయగలరు. ఈ కేంద్రము కూడ వ్యాపించు గాక! దీని చుట్టు అహ్మదీయుల జానావాసము కూడ పెరుగుగాక! ప్రజలు ఇస్లాంను స్వీకరించు దృశ్యమును మనము చూచెదము గాక! రబ్వా వెళ్ళుటకు కూడ మార్గములు సుగమం అగుగాక! మసీహ్ సింహాసనమైన ఖాదియాన్ తిరుగు మార్గములు కూడ సానుకూలమగుగాక! మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నగరములైన మక్కా, మదీనాకు చేరుకొను మార్గములు కూడ తెరుచుకొనుగాక!

ఈ మస్జిద్, దీనికి తోడుగా నిర్మించిన హాలులో రెండు వేల కంటే ఎక్కువ మంది నమాజ్ చేయగలరు. ఈ నిర్మాణము కొరకు విడిగా ఎలాంటి ఆర్థిక పిలుపునివ్వలేదు. జమాఅత్ బడ్జెట్‌తో ఇది నిర్మించబడినందుకు ప్రపంచ జమాఅత్‌లన్ని ఇందులో పాల్గొనట్లే. అల్లాహ్ తఆలా అందరికి సత్ఫలితము ప్రసాదించి, వారి ధనము, కుటుంబములలో శుభములు కలిగించుగాక! ☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................